మహిషాసురమర్దినిగా అమ్మవారు

ఘట్‌కేసర్,అక్టోబర్11: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘట్‌కేసర్‌లోని పలు ప్రాంతాల్లో దుర్గా మాత విగ్రహాలు ప్రత్యేక మండపాలలో పూజలు అందుకుంటున్నారు. నిర్వాహకులు ప్రత్యేక మండ పాలను ఏర్పాటు చేసి ఉదయం,సాయంత్రం వేళల్లో పూజలు చేసి అమ్మవారిని రోజుకో అవతా రంలో అలంకరించి ఒక్కో నైవేద్యాన్ని సమర్పిస్తు న్నారు. మండపాల వద్ద భక్తులు అన్నదానం నిర్వ హిస్తున్నారు. దుర్గామాత మాలను ధరించిన భవా నీలు మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఘట్‌కేసర్‌లోని ఏదులాబాద్‌రోడ్డు, ఆర్టీసీ బస్‌స్టాండ్,మున్సిపాలిటీ కార్యాలయాల వద్ద భారీ దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు.

ఉప్పల్‌లో దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి

ఏదులాబాద్ రోడ్డులోని దుర్గామాత విగ్రహం

మహంకాళి రూపంలో అమ్మవారు

రాజరాజేశ్వరి మాతగా తూంకుంట గాయత్రీమాత


దుర్గాదేవిని దర్శించుకొని పూజలు చేసిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాంప్రదీప్, పాల్గొన్న యూత్ సభ్యులు, కాలనీవాసులు

కీసరగుట్టలో మహిషాసురమర్దినిగా అమ్మవారు

కట్టమైసమ్మ అమ్మవారు

మహిషాసురమర్దినిగా అమ్మవారు

సంతోషాలతో దసరా నిర్వహించుకోవాలి

మాజీ మేయర్ కావ్య

జవహర్‌నగర్, అక్టోబర్ 11: ప్రజలంతా దసరా పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని మాజీ మేయర్ మేకల కావ్య శుక్రవారం తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా తెలంగాణ నిలుస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం పండుగలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పెద్దపీట వేసిందని తెలిపారు. పేద, ధనిక తేడా లేకుండా అందరికీ పండుగ రోజు కొత్త బట్టలు ఉండాలని మాజీ సీఎం కేసీఆర్ ప్రతి ఏటా ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు అందజేసేవారిని గుర్తు చేశారు. దగాపడ్డ తెలంగాణను అనాతి కాలంలోనే మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతమైన ప్రగతిని సాధించి దేశానికే మోడల్‌గా నిలిచిందన్నారు. మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపట్టిన పథకాలు నోటి మాటలకే పరిమితమయ్యాయని పేర్కొన్నారు.

బతుకమ్మ పండుగ బహుమతులు అందజేత

బహుమతులు అందజేస్తున్న వెంకటేశ్వరనగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీపతి

కాప్రా, అక్టోబర్ 11: హెచ్‌బీకాలనీ డివిజన్ వెంకటేశ్వరనగర్ కాలనీలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా అత్యుత్తమంగా రూపొందించిన బతుకమ్మలకు వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రోత్సాహక బహుమతులను అందజేసింది. ఉత్తమ బతుకమ్మను రూపొందించిన సంయుక్తకు ప్రథమ బహుమతి సాయి జ్యోతికి ద్వితీయ బహుమతి, వకుళాదేవికి తృతీయ బహుమతిని కాలనీ అధ్యక్షుడు మామిడాల శ్రీపతి, ప్రధాన కార్యదర్శి వీరభద్రరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ కోశాధికారి బాల్‌రెడ్డి, వసంతరావు, రఘురామ్, నర్సయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలో దుస్తులు పంపిణీ

పిల్లలకు దుస్తులు అందజేస్తున్న గోపి

రామంతాపూర్,అక్టోబర్ 11 : రజక రిజర్వేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రామంతాపూర్ డాన్‌బాస్కో అనాథ పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపీరజక మాట్లాడుతూ డాన్‌బాస్కోలోని పిల్లలు చదువుతోపాటు చేతి వృత్తులలో ప్రావీణ్యత సాధిస్తున్నారన్నారు. రజక రిజర్వేషన్ సమితి ప్రతి సంవత్సరం పేద పిల్లలకు దుస్తులను అందజేస్తుందన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ

మల్కాజిగిరి, దసరా పండుగ సందర్భంగా శుక్రవారం మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు.

దుర్గామాతను దర్శించుకున్న సీఐ

కీసర, అక్టోబర్ 11: కీసర మండలం చీర్యాల్‌లో దుర్గామాతకు కీసర సీఐ వెంకటయ్య ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. నిర్వాహకులు గౌరీశంకర్‌గౌడ్ సీఐకి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు.

లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో చండీహోమం

చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు

కాప్రా, అక్టోబర్ 11: కాప్రాలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో శ్రీభువనేశ్వరీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిదో రోజైన శుక్రవారం అమ్మవారిని మహార్నవమి మహిషాసుర మర్దినిదేవి అవతారంలో అలంకరించారు. అనంతరం ఆలయ అర్చకులు రవిమూర్తి శర్మ ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని చండీహోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయక మిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

శిల్పారామంలో ఆకట్టుకున్న భరతనాట్యం

ఉప్పల్ మినీ శిల్పారామంలో చిన్నారుల కూచిపూడి భరతనాట్యం

రామంతాపూర్,అక్టోబర్ 11 : ఉప్పల్ మినీ శిల్పారామంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతిభ రాజ్‌గౌడ్ శిష్యబృందంతో నిర్వహించిన కూచిపూడి భరతనాట్యం పలువురిని ఎంతో ఆకట్టుకుంది. మహాగణపతి, శ్రీశారదాంబ, ఓం కారరూపిణి, అఖిలాండేశ్వరీ, జనుతశబ్ధం, బతుకమ్మ పాట, అంబాష్టకం, దేవీస్థుతి, మహిషాసుర మర్ధిని, బ్రహ్మాంజలి, సరస్వతి స్తుతి తదితర కీర్తనలు అలరించాయి, ఈ కార్యక్రమంలో సాయిహాన్సిక, పునీత, లాస్యశ్రీ, స్మిత, సంయుక్త, సహస్ర, నిత్యశ్రీ, రితిక, ఆరాధ్య, హాన్విక, రోహిణి, గౌతమి, శాన్వి, గాంగన, పూర్వి, సుధీక్ష, రంజనీ, వేదశ్రీ పాల్గొన్నారు.

ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం అందజేత

ఘట్‌కేసర్,అక్టోబర్11 పోచారం మున్సిపాలిటీలోని పోచారంలో మహిళలకు ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సౌండ్ సిస్టంను అందజేశారు. గ్రామంలోని దాదాపు పది మహిళా గ్రూపులకు ఒక్కో సౌండ్ సిస్టం సుమారు రూ.15 వేల విలువగల ఆటోమెటిక్ సౌండ్ సిస్టమ్‌లను గురువారం రాత్రి బతుకమ్మ సంబరాల సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సామాల యాదగిరిరెడ్డి, వైస్ చైర్మన్ సామల లక్ష్మారెడ్డి,జనరల్ సెక్రటరీ సామల సందీప్‌రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు మహిళలకు అందజేశారు.

పేకాట స్థావరంపై దాడి

కీసర, అక్టోబర్ 11: పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 8 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కీసర పోలీసుల కథనం ప్రకారం.. నాగారం మున్సిపాలిటీలోని మెయిన్ సెంటర్‌లో నాగారం, దమ్మాయిగూడ, ఆర్‌జీకే కాలనీకి చెందిన 8 మంది పలు పార్టీలకు చెందిన నేతలు పేకాట ఆడుతున్నారు. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని రాపల్లిలోని మోడీ అపార్ట్‌మెంట్ విల్లా నెంబర్ 76లో పేకాట ఆడుతున్నారు. సమాచారం తెలుసుకున్న కీసర పోలీసులు దాడులు చేశారు. రూ.3,41,990లక్షల నగదును, 8 సెల్‌ఫోన్, 3 సెట్‌ల ప్లే కార్డులను పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దసరా శుభాకాంక్షలు

మల్కాజిగిరి, అక్టోబర్ 11: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడు మీద మంచి విజయానికి సంకేతంగా విజయ దశమి జరుపుకుంటామని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదనే స్ఫూర్తితో ముందుకు వెళుదామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సిరి సంపదలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నానని అన్నారు.

అంబా భవానీ ఆలయంలో కార్పొరేటర్ పూజలు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 11: గౌతంనగర్ డివిజన్ అంబ భవానీ దేవాలయం, విజయ వినాయక తదితర దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ శుక్రవారం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'ఆరోపణలు సరికాదు'

మల్కాజిగిరి, అక్టోబర్ 11: బీఆర్ఎస్ నాయకుడు, మల్కాజిగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ గుడిమెట్ల సూర్యనారాయణ రెడ్డిపై మౌలాలి డివిజన్ తిరుమలనగర్‌లోని భూమి విషయంలో ఆరోపణలు సరికాదని కుమారుడు డాక్టర్ రాకేశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాజిగిరిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి 1969లో తాజీమ్మన్సా బేగం వద్ద 19ఎకరాల 20గుంటల భూమిని అగ్రిమెంట్ చేసుకున్నామని, ఆమె చనిపోయిన తర్వాత ఆమె కొడుకులు సుజ్జత్ అలీ, బషారత్ అలీ, కూతురు వక్రున్‌నీసా బేగంలకు మళ్లీ డబ్బులు చెల్లించి 1974లో అగ్రిమెంట్, 1977లో సేల్ డీడ్ చేసుకున్నామని తెలిపారు. తమ పూర్వీకులదని ఆరోపణలు చేస్తున్న మాజీద్ షరీఫ్‌కు అనుకూలంగా కోర్టు ఆదేశాలు ఇస్తే తీర్పునకు కట్టుబడి స్వచ్ఛందంగా భూమిని వదుకుంటామని పేర్కొన్నారు.

దసరా పండుగ సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మేయర్ అజయ్‌యాదవ్ -బోడుప్పల్, అక్టోబర్11

దసరా పండుగ సందర్భంగామున్సిపల్ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పవన్‌రెడ్డి -బోడుప్పల్

కార్మికులకు దుస్తులు అందజేత

జవహర్‌నగర్, అక్టోబర్ 11: దసరా పండుగను పురస్కరించుకొని మున్సిపల్ కార్మికులకు మాజీ మేయర్ మేకల కావ్య తన నివాసంలో శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల అయ్యప్పతో దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL FAMILY COURT, CITY CIVIL COURTS, AT HYDERABAD, KALPATARU
F.C. O.P. No. 22 of 2019
Between:
B. Anusha ...Petitioner
AND
B. Venkatesh ...Respondent
To
Billakanti Venkatesh, S/o. B.Subhash Gupta, Aged about 40 Years, Occ: Auto Driver, R/o. LIG-568, H.No. 1-16-112/568, Venkateshwara Nilayam, Annapurana Colony, A.S.Rao Nagar, Secunderabad-500 062.
WHEREAS the above named Petitioner filed Original Petition in FCOP No. 22 of 2019 filed against you seeking Divorce by dissolving the Marriage. Therefore, you are hereby directed to appear before the above mentioned Hon'ble Court in person or through an Advocate on 29-10-2024 at 10.30 A.M., failing which, the matter will be heard and determined on merits in your absence without any further Notice to you.
// BY THE ORDERS OF THE HON'BLE COURT //
V. YADU KRISHNA SAINATH,
Advocate
Villa No. 4, Panchavati,
H.No. 8-2-293/15/B/4, Road No. 14,
Banjara Hills, Hyderabad-500 034,
Ph: 7893372251.